క్లుప్తంగా

పల్లెల్లో మెరుగైన వైద్య సేవలు



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ కావ్య

జరుగుమల్లి: ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కాగొల్లు కావ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని వావిలేటిపాడు గ్రామ సచివాలయ పరిధిలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 64 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ప్రభుత్వ వైద్యశాల్లో ప్రసవం తల్లీబిడ్డకు శ్రేయస్కరమని గర్భిణులకు సూచించారు. తాజా ఆకుకూరలు, కూరగాయలు తీసుకోవాలని చెప్పారు. ఎంపీహెచ్ఎస్ తిరుపతమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ హరిత, ఏఎన్‌ఎం రాధ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

పీసీ పల్లి: పీసీ పల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 18వ తేదీ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి తెలిపారు. ఎంపీపీ అత్యాల జపన్య ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సమావేశానికి మండల ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు.

50 శాతం రాయితీపై గడ్డి జొన్నల పంపిణీ

పీసీ పల్లి: 50 శాతం రాయితీపై గురువారం రైతులకు గడ్డి జొన్నలు పంపిణీ చేశారు. ముద్దపాడు సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో గడ్డిజొన్నల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు వాటిని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయితీ విత్తనాల కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వైఎస్సార్ యంత్ర సేవా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

సహకార పతాకం ఆవిష్కరణ



సహకార పతాకాన్ని ఎగరవేస్తున్న వెంకటేశ్వరరావు

సింగరాయకొండ: 70వ అఖిల భారత సహకార వారోత్సవాలను పురస్కరించుకుని కనుమళ్ల ప్రాథమిక సహకార సంఘ భవనం వద్ద గురువారం సొసైటీ అధ్యక్షుడు మలినేని వెంకటేశ్వరరావు సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. సొసైటీ ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు. కార్యక్రమంలో ఒంగోలు డివిజన్ సహకార అధికారి కందుల వెంకటేశ్వరరెడ్డి, జిల్లా శిక్షణ డిప్యూటీ రిజిస్ట్రార్ కనకదుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వస్త్రాలు పంపిణీ



టంగుటూరులో విద్యార్థులకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న ప్రసన్నలక్ష్మి

టంగుటూరు: స్థానిక పురం సెంటర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఒంగోలు ఐఈఆర్‌టీ, ఉపాధ్యాయురాలు ప్రసన్నలక్ష్మి తండ్రి అమరవీరుడు ముత్తుముల రంగారెడ్డి జ్ఞాపకార్థం 25 మంది విద్యార్థులకు గురువారం వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓలు చెంచుపున్నయ్య, బాలాజీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈ-క్రాప్ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి

కొండపి(సింగరాయకొండ): ఈ-క్రాప్ ధ్రువీకరణ పత్రాలు రైతులకు అందజేయాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు ఆదేశించారు. కొండపి-1వ రైతు భరోసా కేంద్రంలో జిల్లా వ్యవసాయాధికారి చేతుల మీదుగా సబ్సిడీపై శనగ విత్తనాలను గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సింగరాయకొండ ఏడీఏ నిర్మలకుమారి, కొండపి ఏఓ విజయకుమార్, వీఏఏ వెంకట నారాయణ, నాయకులు ఆరికట్ల హరినారాయణ, గొట్టిపాటి మురళి, రైతులు పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

లింగసముద్రం: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై ఎం.బాజీబాబు తెలిపారు. గురువారం తెల్లవారుజామున ఇసుక లోడుతో లింగసముద్రం వస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు చెప్పారు. కందుకూరు సెబ్ అధికారులు సీఐ డి.వెంకటేశ్వర్లు, ఎస్సై మౌలాలీలు మండలంలోని అన్నెబోయినపల్లె వద్ద ఇసుక లోడుతో వెళుతున్న మరో ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు చెప్పారు. రెండు ట్రాక్టర్ల డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

జగనన్న చేసిన మేలు చూసి ఓటేయండి



దూబగుంట్లలో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, పార్టీ మండల అధ్యక్షుడు



కనిగిరిలో సంక్షేమ పథకాల డిస్‌ప్లేను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ గఫార్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు

కనిగిరి రూరల్: నవరత్నాల పథకాలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఇంటికి లబ్ధి చేకూర్చారని, జగనన్న చేసిన మేలు చూసి వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలని పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి (బన్నీ) అన్నారు. మండలంలోని పునుగోడు సచివాలయంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, సర్పంచ్ తిమ్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రసాద్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగాలంటే మళ్లీ జగనన్నను సీఎం చేయాలన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను నిలువునా మోసం చేశాడని తీవ్రంగా దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సచివాలయ వ్యవస్థతో అర్హతే ప్రమాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందజేసినట్లు చెప్పారు. ప్రతి ఇంట్లో రూ.లక్ష నుంచి రూ.20 లక్షల వరకు లబ్ధి జరిగిందన్నారు. తొలుత పార్టీ జెండా, సంక్షేమ పథకాల డిస్‌ప్లేను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి అనుపమ, ఎంపీడీఓ మల్లికార్జునరావు, సర్పంచ్ తిమ్మయ్య, ఉప సర్పంచ్ అల్లాటిపల్లి వెంకటరెడ్డి, ఏ కొండారెడ్డి, స్థానిక నాయకులు, గృహ సారథులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన : మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం కొనసాగుతుందని కనిగిరి మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్‌గఫార్ అన్నారు. ‘ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలి’ అనే కార్యక్రమాన్ని కనిగిరి పట్టణంలోని 2వ సచివాలయం చింతలపాలెంలో కౌన్సిలర్ నక్కా రామకృష్ణ, మీరావలి, డి.రవి, పాపసాని కృష్ణారెడ్డి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గఫార్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్లుగా పరిపాలన సాగుతోందన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే తిరిగి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు దేవరాజ్, రామనబోయిన శ్రీను, నల్లబాల రత్తమ్మ, భారతి, యోగిరెడ్డి, తమ్మినేని శ్రీను, నాగూర్‌బీ, పెన్నా పెద్దనాగయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు...

పామూరు: అర్హతే ప్రామాణికంగా రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తోందని ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. మండలంలోని దూబగుంట్ల సచివాలయ పరిధిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయంలో పథకాల లబ్ధి వివరాల బోర్డ్, పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌బాషా, రైతు విభాగం మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాసరెడ్డి, షేక్ జమీలా, పద్మ, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, గోవిందయ్య, ఉడుముల ప్రభాకర్, బుక్కాపురం సర్పంచ్ రాధాకృష్ణ, ఎస్‌కే సూరిపోగు మాల్యాద్రి, దుగ్గిరెడ్డి రామచంద్రారెడ్డి, వీరాంజనేయరెడ్డి, ఓబుల్‌రాజు, కందుల శివరామిరెడ్డి, నాయబ్‌రసూల్, తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికే సంక్షేమ పథకాలు...

సీఎస్ పురం (పామూరు): పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తోందని ఎంపీడీవో సీహెచ్ రామచంద్రరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య అన్నారు. మండలంలోని పెదరాజుపాలెం సచివాలయం పరిధిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని సర్పంచ్ పందిళ్ల నాగమణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ పరిధిలో లబ్ధిదారులు గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో పొందిన లబ్ధి వివరాలతో కూడిన బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ కే సుందరరామయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, సర్పంచ్ పందిళ్ల నాగమణి, పీఎస్ సుధాకర్‌రెడ్డి, దనెంకుల నాగేంద్ర, డి.నాగేశ్వరరావు, మీసాల వెంకటస్వామి, తేజ, డి.నారార్జున, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పొన్నలూరు: పొన్నలూరు మండలంలోని బోగనంపాడు సచివాలయం పరిధిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు మాట్లాడుతూ.. బోగనంపాడు సచివాలయం పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం రూ.20.22 కోట్లతో సంక్షేమ, అభివృద్ధి పనులను చేపట్టిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపిరెడ్డి ఈశ్వర్‌రెడ్డి, సిరిగిరి గోపాల్‌రెడ్డి, ఈఓఆర్డీ నాగేశ్వరరావు, సర్పంచ్ బడుగు సత్యకుమార్, దరిమడుగు కొండలరావు, జిడ్డు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు: టంగుటూరు మండలంలోని వల్లూరు సచివాలయంలో గురువారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సచివాలయంలో గత నాలుగున్నరేళ్ల పాలనలో ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమం, అభివృద్ధి ద్వారా రూ.14 కోట్లు అందాయని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ నర్రా జగదీష్‌బాబు, సర్పంచి వల్లూరి పద్మ, ఎంపీటీసీ యలసిరి సత్యవాణి, కుందం హనుమారెడ్డి, సనగర కోటి, కుందం శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి స్వర్ణకుమార్, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

☛ సింగరాయకొండ మండలంలోని పాకల సచివాలయం-1లో వై ఏపీ నీడ్స్ జగన్ నిర్వహించారు. సచివాలయం పరిధిలో ప్రజలకు ప్రభుత్వం ద్వారా రూ.40.4 లక్షలు లబ్ధి చేకూరిందని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి, ఎంపీటీసీలు గొల్లమూడు అశోకరెడ్డి, దేపూరి శ్రీనివాసులు, కోల్లూరి అంకయ్య, ఉప సర్పంచి మల్లెల ప్రభాకరరెడ్డి, సచివాలయ కన్వీనర్లు తాతయ్య, గొల్లపూడి గవర్ధన, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

☛ కొండపి మండలం పెద్ద కండ్లగుంట్ల సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఆ సచివాలయం పరిధిలో సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం రూ. 16,71 లక్షలు ఖర్చు చేసిందని నాయకులు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ, డిప్యూటీ తహసీల్దార్, ఎంపీటీసీ బొల్లా సుబ్బారావు, సర్పంచి భువనగిరి సత్యనారాయణ, పోలినేని రాఘవరావు, తానికొండ రామయ్య, బొల్లా శ్రీమన్నారాయణ, కార్యదర్శి చలపతిరావు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

జరుగుమల్లి: మండలంలోని చిరికూరపాడులో సంక్షేమ, అభివృద్ధి పనులకు ఇప్పటి వరకు రూ.24,75 కోట్లు వెచ్చించినట్లు ఎంపీపీ బెల్లం నిర్మల, మాజీ ఎంపీపీ బెల్లం సత్యన్నారయణ తెలిపారు. మండల జేసీఎస్ కన్వీనరు తాటికొండ రామచంద్రరావు, మండల కన్వీనర్ బత్తిన మనోహర్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జడా రిచర్డ్స్, దావగూడూరు సర్పంచి చెన్నారెడ్డి రామ్మూర్తి, నాయకులు కంచెర్ల ప్రసాద్, పాలడుగు వీరయ్య చౌదరి, నోడల్ అధికారి అంజలీదేవి తదితరులు పాల్గొన్నారు.



పునుగోడులో సంక్షేమ పథకాల డిస్‌ప్లేను ఆవిష్కరిస్తున్న పీడీసీసీబీ చైర్మన్ బన్నీ, జెడ్పీటీసీ



రాజుపాలెంలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో, సర్పంచ్, నాయకులు



వల్లూరు సచివాలయంలో సంక్షేమ పట్టికను ప్రారంభిస్తున్న ఎంపీపీ కోటేశ్వరమ్మ



జరుగుమల్లిలో పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ బెల్లం నిర్మల



బోగనంపాడులో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేస్తున్న నాయకులు

వైఎస్సార్ సీపీలోకి 16 కుటుంబాలు



టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు వేస్తున్న హుసేన్‌రెడ్డి

పామూరు: మండలంలోని వగ్గంపల్లె పంచాయతీ పరిధిలోని కొండారెడ్డిపల్లె గ్రామానికి చెందిన పలువురితో పాటు పామూరు ఎస్టీకాలనీ, కరెంట్ ఆఫీస్ కాలనీకి చెందిన మొత్తం 16 కుటుంబాల వారు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరి పారా వెంకటేశ్వర్లు, పారా ఆదినారాయణతో పాటు మిగతా కుటుంబాల వారికి వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు, పాలనకు ఆకర్షితులమై వైఎస్సార్ సీపీలో చేరినట్లు తెలిపారు. హుసేన్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మండలంలో వైఎస్సార్ సీపీ గత ఎన్నికల కంటే మరింత మెజార్టీ సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, మారం మాలకొండారెడ్డి, కందుల శివరామిరెడ్డి, చింతం బాలిరెడ్డి, గోవిందయ్య, బారాషరీఫ్, ఎలికా అచ్చయ్య, ఆర్.వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై గ్రామసభ



గ్రామం చిత్రపటాన్ని రోడ్డుపై చిత్రీకరించి పనుల గురించి వివరిస్తున్న టీఏ మనోహర్

వెలిగండ్ల: వచ్చే ఆర్థిక సంవత్సరంలో గ్రామంలో చేపట్టబోయే ఉపాధి హామీ పథకం పనులను ముందుగా గుర్తించాలని టీఏ మనోహర్ సూచించారు. మండలంలోని మరపగుంట్ల గ్రామంలో గురువారం ఉపాధి పనుల ప్రణాళిక గురించి సమావేశం నిర్వహించారు. టీఏ మనోహర్ మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి కోసం చేపట్టబోయే పనుల గురించి ముందుగా తెలియజేయాలన్నారు. తయారు చేసిన ప్రణాళిక ప్రకారమే పనులు మంజూరవుతాయన్నారు. గ్రామం చిత్రపటాన్ని రోడ్డుపై చిత్రీకరించి పనుల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీఏ నాగలింగేశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఓవర్‌హెడ్ ట్యాంకులతో నీటి కష్టాలకు చెక్



పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ, నాయకులు

పామూరు: ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించి వాటి ద్వారా ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేసి నీరు సరఫరా చేయడం ద్వారా నీటి కష్టాలు తీరతాయని ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని బలిజపాలెంలో జలజీవన్ మిషన్ పథకం కింద రూ.21 లక్షలతో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి భూమిపూజ చేసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న వేసవి నాటికి మండలంలో ఎక్కడా నీటి ఇక్కట్లు లేకుండా చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. త్వరితగతిన ఓవర్‌హెడ్‌ట్యాంకు నిర్మాణం పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో వెంకట్రావు, వెంకట కృష్ణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌బాషా, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, తాళ్ల నాగేశ్వరరావు, దండు నారాయణరెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

వైభవంగా ధర్మప్రచార రథయాత్ర



ధర్మప్రచార రథోత్సవంలో పాల్గొన్న ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు

సీఎస్ పురం (పామూరు): ధర్మప్రచార వారోత్సవాల్లో భాగంగా సీఎస్ పురంలో గురువారం రాత్రి మండలంలోని మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ధర్మప్రచార రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కామాక్షీ సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం వద్ద నుంచి ధర్మప్రచార రథోత్సవాన్ని ఆలయ చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఈవో జి.రమణారెడ్డి ప్రారంభించారు. సనాతన హిందూ ధర్మ పరిరక్షణార్థం ధర్మ ప్రచారం, ఆలయ, హిందూ సంస్కృతి సంప్రదాయాల వ్యాప్తికోసం ధర్మప్రచార రథోత్సవం నిర్వహిస్తునట్లు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, జిలకర నారాయణ, అంజనాదేవి, ఆలా లక్ష్మయ్య, కొమ్మినేని వెంకటరావు, భక్తులు పాల్గొన్నారు.

గ్రంథాలయ ఉద్యమకారులకు నివాళి



ఉద్యమకారుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న చైర్మన్ గఫార్ తదితరులు

కనిగిరి రూరల్: గ్రంథాలయ అభ్యున్నతి కోసం, స్వాతంత్రోద్యమ సమాచారం, జ్ఞాన సముపార్జన కోసం ప్రతి గ్రామంలో గ్రంథాలయాలు అవసరమని పోరాడిన అమరవీరుల ఉద్యమ స్ఫూర్తి ఆదర్శనీయమని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్‌గఫార్ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా స్థానిక గ్రంథాలయంలో అయ్యంకి వెంకటరమణయ్య, ఎస్ఆర్ రంగనాథ, పాతూరి నాగభూషణం చిత్రపటాలకు గురువారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రంథపాలకుడు ఎస్‌కే అహమ్మద్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన సభలో జేవీవీ జాతీయ కార్యదర్శి ఎస్‌కే గయాజ్, యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు వి.మాలకొండారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపాల కృష్ణారెడ్డి, మనీషా, స్థానిక నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహనీయులకు నివాళి



జరుగుమల్లిలో గ్రంథాలయోద్యమకారులకు నివాళి..



టంగుటూరులో గ్రంథాలయోద్యమ పితామహులకు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

టంగుటూరు: స్థానిక గ్రంథాలయంలో లైబ్రేరియన్ గుమ్మడి వర్ధనరాజు ఆధ్వర్యంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను మూడో రోజున గురువారం నిర్వహించారు. గ్రంథాలయ ఉద్యమ పితామహులు డాక్టర్ రంగనాథన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకట రమణయ్య మొదలైన వారిని స్మరించుకుని వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, పాఠకులు పాల్గొన్నారు.

జరుగుమల్లి: గ్రంథాలయ పితామహుల త్యాగాలను మరువలేమని బీసీ హాస్టల్ వార్డెన్ రంగలక్ష్మమ్మ కొనియాడారు. గ్రంథాలయ ఉద్యమ పితామహులు డాక్టర్ ఎస్సార్ రంగనాథన్, అయ్యంకి వెంకట రమణయ్య, పాతూరి నాగభూషణం చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు చిత్ర లేఖనం, వ్యాస రచన పోటీలను గ్రంథాలయం ఆవరణలో లైబ్రేరియన్ లక్ష్మీనరసమ్మ నిర్వహించారు. ఉపాధ్యాయులు, బాలబాలికలు పాల్గొన్నారు.

సహకార సంఘాలను బలోపేతం చేయాలి

ఉలవపాడు: సహకార సంఘాలను బలోపేతం చేయాలని డివిజనల్ కోపరేటివ్ అధికారి రవిచంద్రారెడ్డి అన్నారు. ఉలవపాడు సహకార సంఘ కార్యాలయం వద్ద 70వ సహకార వారోత్సవాల్లో భాగంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తక్కువ వడ్డీకి రుణాలు విరివిగా అందచేయాలని అన్నారు. పెట్రోల్ బంకులు, మొబైల్ షాపుల ఏర్పాటుకు కూడా లోన్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



ఉలవపాడులో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ఉలవపాడు: స్థానిక శాఖా గ్రంథాలయంలో గురువారం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు గ్రంథాలయాలు-ఆవశ్యకతకు సంబంధించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఉలవపాడులోని వివిధ పాఠశాలలకు చెందిన 135 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు 20వ తేదీ బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రంథ పాలకుడు దాసరి కోటేశ్వరరావు తోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పల్లెల్లో మెరుగైన వైద్య సేవలు



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ కావ్య

జరుగుమల్లి: ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కాగొల్లు కావ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని వావిలేటిపాడు గ్రామ సచివాలయ పరిధిలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 64 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ప్రభుత్వ వైద్యశాల్లో ప్రసవం తల్లీబిడ్డకు శ్రేయస్కరమని గర్భిణులకు సూచించారు. తాజా ఆకుకూరలు, కూరగాయలు తీసుకోవాలని చెప్పారు. ఎంపీహెచ్ఎస్ తిరుపతమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ హరిత, ఏఎన్ఎం రాధ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

పీసీ పల్లి: పీసీ పల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 18వ తేదీ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి తెలిపారు. ఎంపీపీ అత్యాల జపన్య ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సమావేశానికి మండల ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు.

50 శాతం రాయితీపై గడ్డి జొన్నల పంపిణీ

పీసీ పల్లి: 50 శాతం రాయితీపై గురువారం రైతులకు గడ్డి జొన్నలు పంపిణీ చేశారు. ముద్దపాడు సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో గడ్డిజొన్నల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు వాటిని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయితీ విత్తనాల కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వైఎస్సార్ యంత్ర సేవా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

సహకార పతాకం ఆవిష్కరణ



సహకార పతాకాన్ని ఎగరవేస్తున్న వెంకటేశ్వరరావు

సింగరాయకొండ: 70వ అఖిల భారత సహకార వారోత్సవాలను పురస్కరించుకుని కనుమళ్ల ప్రాథమిక సహకార సంఘ భవనం వద్ద గురువారం సొసైటీ అధ్యక్షుడు మలినేని వెంకటేశ్వరరావు సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. సొసైటీ ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు. కార్యక్రమంలో ఒంగోలు డివిజన్ సహకార అధికారి కందుల వెంకటేశ్వరరెడ్డి, జిల్లా శిక్షణ డిప్యూటీ రిజిస్ట్రార్ కనకదుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వస్త్రాలు పంపిణీ



టంగుటూరులో విద్యార్థులకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న ప్రసన్నలక్ష్మి

టంగుటూరు: స్థానిక పురం సెంటర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఒంగోలు ఐఈఆర్‌టీ, ఉపాధ్యాయురాలు ప్రసన్నలక్ష్మి తండ్రి అమరవీరుడు ముత్తుముల రంగారెడ్డి జ్ఞాపకార్థం 25 మంది విద్యార్థులకు గురువారం వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓలు చెంచుపున్నయ్య, బాలాజీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈ-క్రాప్ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి

కొండపి(సింగరాయకొండ): ఈ-క్రాప్ ధ్రువీకరణ పత్రాలు రైతులకు అందజేయాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు ఆదేశించారు. కొండపి-1వ రైతు భరోసా కేంద్రంలో జిల్లా వ్యవసాయాధికారి చేతుల మీదుగా సబ్సిడీపై శనగ విత్తనాలను గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సింగరాయకొండ ఏడీఏ నిర్మలకుమారి, కొండపి ఏఓ విజయకుమార్, వీఏఏ వెంకట నారాయణ, నాయకులు ఆరికట్ల హరినారాయణ, గొట్టిపాటి మురళి, రైతులు పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

లింగసముద్రం: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై ఎం.బాజీబాబు తెలిపారు. గురువారం తెల్లవారుజామున ఇసుక లోడుతో లింగసముద్రం వస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు చెప్పారు. కందుకూరు సెబ్ అధికారులు సీఐ డి.వెంకటేశ్వర్లు, ఎస్సై మౌలాలీలు మండలంలోని అన్నెబోయినపల్లె వద్ద ఇసుక లోడుతో వెళుతున్న మరో ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించినట్లు చెప్పారు. రెండు ట్రాక్టర్ల డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

జగనన్న చేసిన మేలు చూసి ఓటేయండి



దూబగుంట్లలో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, పార్టీ మండల అధ్యక్షుడు



కనిగిరిలో సంక్షేమ పథకాల డిస్‌ప్లేను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ గఫార్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు

కనిగిరి రూరల్: నవరత్నాల పథకాలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఇంటికి లబ్ధి చేకూర్చారని, జగనన్న చేసిన మేలు చూసి వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలని పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి (బన్నీ) అన్నారు. మండలంలోని పునుగోడు సచివాలయంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, సర్పంచ్ తిమ్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రసాద్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగాలంటే మళ్లీ జగనన్నను సీఎం చేయాలన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను నిలువునా మోసం చేశాడని తీవ్రంగా దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సచివాలయ వ్యవస్థతో అర్హతే ప్రమాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందజేసినట్లు చెప్పారు. ప్రతి ఇంట్లో రూ.లక్ష నుంచి రూ.20 లక్షల వరకు లబ్ధి జరిగిందన్నారు. తొలుత పార్టీ జెండా, సంక్షేమ పథకాల డిస్‌ప్లేను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి అనుపమ, ఎంపీడీఓ మల్లికార్జునరావు, సర్పంచ్ తిమ్మయ్య, ఉప సర్పంచ్ అల్లాటిపల్లి వెంకటరెడ్డి, ఏ కొండారెడ్డి, స్థానిక నాయకులు, గృహ సారథులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన : మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం కొనసాగుతుందని కనిగిరి మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్‌గఫార్ అన్నారు. ×ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలి? అనే కార్యక్రమాన్ని కనిగిరి పట్టణంలోని 2వ సచివాలయం చింతలపాలెంలో కౌన్సిలర్ నక్కా రామకృష్ణ, మీరావలి, డి.రవి, పాపసాని కృష్ణారెడ్డి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గఫార్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్లుగా పరిపాలన సాగుతోందన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే తిరిగి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు దేవరాజ్, రామనబోయిన శ్రీను, నల్లబాల రత్తమ్మ, భారతి, యోగిరెడ్డి, తమ్మినేని శ్రీను, నాగూర్‌బీ, పెన్నా పెద్దనాగయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు...

పామూరు: అర్హతే ప్రామాణికంగా రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తోందని ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. మండలంలోని దూబగుంట్ల సచివాలయ పరిధిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయంలో పథకాల లబ్ధి వివరాల బోర్డ్, పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌బాషా, రైతు విభాగం మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాసరెడ్డి, షేక్ జమీలా, పద్మ, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, గోవిందయ్య, ఉడుముల ప్రభాకర్, బుక్కాపురం సర్పంచ్ రాధాకృష్ణ, ఎస్‌కే సూరిపోగు మాల్యాద్రి, దుగ్గిరెడ్డి రామచంద్రారెడ్డి, వీరాంజనేయరెడ్డి, ఓబుల్‌రాజు, కందుల శివరామిరెడ్డి, నాయబ్‌రసూల్, తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికే సంక్షేమ పథకాలు...

సీఎస్ పురం (పామూరు): పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తోందని ఎంపీడీవో సీహెచ్ రామచంద్రరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య అన్నారు. మండలంలోని పెదరాజుపాలెం సచివాలయం పరిధిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని సర్పంచ్ పందిళ్ల నాగమణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ పరిధిలో లబ్ధిదారులు గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో పొందిన లబ్ధి వివరాలతో కూడిన బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ కే సుందరరామయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, సర్పంచ్ పందిళ్ల నాగమణి, పీఎస్ సుధాకర్‌రెడ్డి, దనెంకుల నాగేంద్ర, డి.నాగేశ్వరరావు, మీసాల వెంకటస్వామి, తేజ, డి.నారార్జున, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పొన్నలూరు: పొన్నలూరు మండలంలోని బోగనంపాడు సచివాలయం పరిధిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు మాట్లాడుతూ.. బోగనంపాడు సచివాలయం పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం రూ.20.22 కోట్లతో సంక్షేమ, అభివృద్ధి పనులను చేపట్టిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపిరెడ్డి ఈశ్వర్‌రెడ్డి, సిరిగిరి గోపాల్‌రెడ్డి, ఈఓఆర్డీ నాగేశ్వరరావు, సర్పంచ్ బడుగు సత్యకుమార్, దరిమడుగు కొండలరావు, జిడ్డు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు: టంగుటూరు మండలంలోని వల్లూరు సచివాలయంలో గురువారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సచివాలయంలో గత నాలుగున్నరేళ్ల పాలనలో ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమం, అభివృద్ధి ద్వారా రూ.14 కోట్లు అందాయని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ నర్రా జగదీష్‌బాబు, సర్పంచి వల్లూరి పద్మ, ఎంపీటీసీ యలసిరి సత్యవాణి, కుందం హనుమారెడ్డి, సనగర కోటి, కుందం శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి స్వర్ణకుమార్, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

☛ సింగరాయకొండ మండలంలోని పాకల సచివాలయం-1లో వై ఏపీ నీడ్స్ జగన్ నిర్వహించారు. సచివాలయం పరిధిలో ప్రజలకు ప్రభుత్వం ద్వారా రూ.40.4 లక్షలు లబ్ధి చేకూరిందని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి, ఎంపీటీసీలు గొల్లమూడు అశోకరెడ్డి, దేవూరి శ్రీనివాసులు, కోల్లూరి అంకయ్య, ఉప సర్పంచి మల్లెల ప్రభాకరరెడ్డి, సచివాలయ కన్వీనర్లు తాతయ్య, గొల్లపూడి గవర్ధన, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

☛ కొండపి మండలం పెద్ద కండ్లగుంట్ల సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఆ సచివాలయం పరిధిలో సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం రూ. 16,71 లక్షలు ఖర్చు చేసిందని నాయకులు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ, డిప్యూటీ తహసీల్దార్, ఎంపీటీసీ బొల్లా సుబ్బారావు, సర్పంచి భువనగిరి సత్యనారాయణ, పోలినేని రాఘవరావు, తానికొండ రామయ్య, బొల్లా శ్రీమన్నారాయణ, కార్యదర్శి చలపతిరావు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

జరుగుమల్లి: మండలంలోని చిరికూరపాడులో సంక్షేమ, అభివృద్ధి పనులకు ఇప్పటి వరకు రూ.24.75 కోట్లు వెచ్చించినట్లు ఎంపీపీ బెల్లం నిర్మల, మాజీ ఎంపీపీ బెల్లం సత్యన్నారయణ తెలిపారు. మండల జేసీఎస్ కన్వీనరు తాటికొండ రామచంద్రరావు, మండల కన్వీనర్ బత్తిన మనోహర్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జడా రిచర్స్, దావగూడూరు సర్పంచి చెన్నారెడ్డి రామ్మూర్తి, నాయకులు కంచెర్ల ప్రసాద్, పాలడుగు వీరయ్య చౌదరి, నోడల్ అధికారి అంజలీదేవి తదితరులు పాల్గొన్నారు.



పునుగోడులో సంక్షేమ పథకాల డిస్‌ప్లేను ఆవిష్కరిస్తున్న పీడీసీసీబీ చైర్మన్ బన్నీ, జెడ్పీటీసీ



రాజుపాలెంలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో, సర్పంచ్, నాయకులు



వల్లూరు సచివాలయంలో సంక్షేమ పట్టికను ప్రారంభిస్తున్న ఎంపీపీ కోటేశ్వరమ్మ



జరుగుమల్లిలో పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ బెల్లం నిర్మల



బోగనంపాడులో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేస్తున్న నాయకులు

వైఎస్సార్ సీపీలోకి 16 కుటుంబాలు



టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు వేస్తున్న హుసేన్‌రెడ్డి

పామూరు: మండలంలోని వగ్గంపల్లె పంచాయతీ పరిధిలోని కొండారెడ్డిపల్లె గ్రామానికి చెందిన పలువురితో పాటు పామూరు ఎస్టీకాలనీ, కరెంట్ ఆఫీస్ కాలనీకి చెందిన మొత్తం 16 కుటుంబాల వారు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరి పారా వెంకటేశ్వర్లు, పారా ఆదినారాయణతో పాటు మిగతా కుటుంబాల వారికి వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు, పాలనకు ఆకర్షితులమై వైఎస్సార్ సీపీలో చేరినట్లు తెలిపారు. హుసేన్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మండలంలో వైఎస్సార్ సీపీ గత ఎన్నికల కంటే మరింత మెజార్టీ సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, మారం మాలకొండారెడ్డి, కందుల శివరామిరెడ్డి, చింతం బాలిరెడ్డి, గోవిందయ్య, బారాషరీఫ్, ఎలికా అచ్చయ్య, ఆర్.వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై గ్రామసభ



గ్రామం చిత్రపటాన్ని రోడ్డుపై చిత్రీకరించి పనుల గురించి వివరిస్తున్న టీఏ మనోహర్

వెలిగండ్ల: వచ్చే ఆర్థిక సంవత్సరంలో గ్రామంలో చేపట్టబోయే ఉపాధి హామీ పథకం పనులను ముందుగా గుర్తించాలని టీఏ మనోహర్ సూచించారు. మండలంలోని మరపగుంట్ల గ్రామంలో గురువారం ఉపాధి పనుల ప్రణాళిక గురించి సమావేశం నిర్వహించారు. టీఏ మనోహర్ మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి కోసం చేపట్టబోయే పనుల గురించి ముందుగా తెలియజేయాలన్నారు. తయారు చేసిన ప్రణాళిక ప్రకారమే పనులు మంజూరవుతాయన్నారు. గ్రామం చిత్రపటాన్ని రోడ్డుపై చిత్రీకరించి పనుల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీఏ నాగలింగేశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఓవర్‌హెడ్ ట్యాంకులతో నీటి కష్టాలకు చెక్



పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ, నాయకులు

పామూరు: ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించి వాటి ద్వారా ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేసి నీరు సరఫరా చేయడం ద్వారా నీటి కష్టాలు తీరతాయని ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని బలిజపాలెంలో జలజీవన్ మిషన్ పథకం కింద రూ.21 లక్షలతో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి భూమిపూజ చేసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న వేసవి నాటికి మండలంలో ఎక్కడా నీటి ఇక్కట్లు లేకుండా చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. త్వరితగతిన ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణం పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో వెంకట్రావు, వెంకట కృష్ణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌బాషా, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, తాళ్ల నాగేశ్వరరావు, దండు నారాయణరెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

వైభవంగా ధర్మప్రచార రథయాత్ర



ధర్మప్రచార రథోత్సవంలో పాల్గొన్న ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు

సీఎస్ పురం (పామూరు): ధర్మప్రచార వారోత్సవాల్లో భాగంగా సీఎస్ పురంలో గురువారం రాత్రి మండలంలోని మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ధర్మప్రచార రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కామాక్షీ సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం వద్ద నుంచి ధర్మప్రచార రథోత్సవాన్ని ఆలయ చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఈవో జి.రమణారెడ్డి ప్రారంభించారు. సనాతన హిందూ ధర్మ పరిరక్షణార్థం ధర్మ ప్రచారం, ఆలయ, హిందూ సంస్కృతి సంప్రదాయాల వ్యాప్తికోసం ధర్మప్రచార రథోత్సవం నిర్వహిస్తునట్లు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, జిలకర నారాయణ, అంజనాదేవి, ఆలా లక్ష్మయ్య, కొమ్మినేని వెంకటరావు, భక్తులు పాల్గొన్నారు.

గ్రంథాలయ ఉద్యమకారులకు నివాళి



ఉద్యమకారుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న చైర్మన్ గఫార్ తదితరులు

కనిగిరి రూరల్: గ్రంథాలయ అభ్యున్నతి కోసం, స్వాతంత్రోద్యమ సమాచారం, జ్ఞాన సముపార్జన కోసం ప్రతి గ్రామంలో గ్రంథాలయాలు అవసరమని పోరాడిన అమరవీరుల ఉద్యమ స్ఫూర్తి ఆదర్శనీయమని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్‌గఫార్ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా స్థానిక గ్రంథాలయంలో అయ్యంకి వెంకటరమణయ్య, ఎస్ఆర్ రంగనాథ, పాతూరి నాగభూషణం చిత్రపటాలకు గురువారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రంథపాలకుడు ఎస్‌కే అహమ్మద్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన సభలో జేవీవీ జాతీయ కార్యదర్శి ఎస్‌కే గయాజ్, యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు వి.మాలకొండారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపాల కృష్ణారెడ్డి, మనీషా, స్థానిక నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహనీయులకు నివాళి



జరుగుమల్లిలో గ్రంథాలయోద్యమకారులకు నివాళి..

టంగుటూరు: స్థానిక గ్రంథాలయంలో లైబ్రేరియన్ గుమ్మడి వర్ధనరాజు ఆధ్వర్యంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను మూడో రోజున గురువారం నిర్వహించారు. గ్రంథాలయ ఉద్యమ పితామహులు డాక్టర్ రంగనాథన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకట రమణయ్య మొదలైన వారిని స్మరించుకుని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, పాఠకులు పాల్గొన్నారు.

జరుగుమల్లి: గ్రంథాలయ పితామహుల త్యాగాలను మరువలేమని బీసీ హాస్టల్ వార్డెన్ రంగలక్ష్మమ్మ కొనియాడారు. గ్రంథాలయ ఉద్యమ పితామహులు డాక్టర్ ఎస్సార్ రంగనాథన్, అయ్యంకి వెంకట రమణయ్య, పాతూరి నాగభూషణం చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు చిత్ర లేఖనం, వ్యాస రచన పోటీలను గ్రంథాలయం ఆవరణలో లైబ్రేరియన్ లక్ష్మీనరసమ్మ నిర్వహించారు. ఉపాధ్యాయులు, బాలబాలికలు పాల్గొన్నారు.



టంగుటూరులో గ్రంథాలయోద్యమ పితామహులకు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

సహకార సంఘాలను బలోపేతం చేయాలి

ఉలవపాడు: సహకార సంఘాలను బలోపేతం చేయాలని డివిజనల్ కోపరేటివ్ అధికారి రవిచంద్రారెడ్డి అన్నారు. ఉలవపాడు సహకార సంఘ కార్యాలయం వద్ద 70వ సహకార వారోత్సవాల్లో భాగంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తక్కువ వడ్డీకి రుణాలు విరివిగా అందచేయాలని అన్నారు. పెట్రోల్ బంకులు, మొబైల్ షాపుల ఏర్పాటుకు కూడా లోన్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



ఉలవపాడులో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ఉలవపాడు: స్థానిక శాఖా గ్రంథాలయంలో గురువారం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు గ్రంథాలయాలు-ఆవశ్యకతకు సంబంధించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఉలవపాడులోని వివిధ పాఠశాలలకు చెందిన 135 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు 20వ తేదీ బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రంథ పాలకుడు దాసరి కోటేశ్వరరావు తోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.